# నిష్కామకర్మ

## కొంతి కృష్ణమూర్తి

రైల్లో ఎక్కి బెడ్డింగ్ పర్చాడు, మూడో తరగతి ప్రయాణీకులకు రైల్వేవారు చేసే సదుపాయాలు చాల వున్నట్టు - కమలాకర్.

కొద్దిసేపట్లో నే పెట్టెనిండింది 'టకప్'లో వున్న మరో పెద్దమనిషి రైలు కదిలేవేళ ఎక్కి కరుణాకర్‌ని ఈర్ష్యతో చూడసాగాడు. చేతిలో తోలుసంచీ యేదోవుంది

స్థలం చాలక నుంచున్న మరికొందరు పెద్దమనుష్యులు, కాళ్ళు పీకడంవల్లనో, తెల్లిస్తున్న హెచ్చుకేట్లబాధవల్లో, రైల్వే వాళ్ళనీ, పడుకున్న వాళ్ళనీ, విధినీ అందర్నీ నిందించసాగారు

"మిస్టర్! కొంచెం పక్కనకూచో వచ్చా!" అన్నాడు ఆ ఆగంతుకుడు.

"నిరభ్యంతరంగా" అన్నాడు కరుణాకర్.

ఆయన చేటంత మొహంచేసుకుని, అక్కడ కూర్చొని, "ఎందాక?" అన్నాడు.

"మదిర...మీరో?"

"వైజాగ్"

రైలు కదలడంతో జనం రొద కొంచెం తగ్గింది. సమయాంతరాలు సమంగా కలిగిన రైలుధ్వని వింతగా వీనులకు తోచసాగింది.

అంతవరకూ నుంచున్న వాళ్ళంతా బెడింగ్‌లపైనా, పెట్టెలపైనా, తమకి తోచినచోట్ల కూచోసాగారు.

"మొన్న జనగామదగ్గర జరిగిన రైలు ప్రమాదంగురించి విన్నారా?" అన్నాడాయన.

కరుణాకర్ గుండె జలదరించింది. పైకి "వినకేం! విన్నాను. అప్పట్నించీ రైలు ప్రయాణమంటే నే అందరికీ హడలుగా వుంది" అన్నాడు.

"ఆ రైల్లో నేనూ వున్నాను!"

కమలాకర్ ఆత్రుత ఎక్కువైంది.

"మీరా! ఎలా బతికారు?"

"అంతా దైవికం అనుకోండి. ఆ లేరులో 'చా' తాగడానికి వెళ్ళాను. రైలు కదిలింది. నా పెట్టెదాటిపోయింది. గత్యంతరం లేక చివరి బోగీలో ఎక్కాను, ఖాజీపేటలో సామాను తీసుకోవొచ్చని. కొంతసేపట్లో వర్షం భోరున కురవసాగింది. అన్ని కిటికీలు మూసేసుకున్నాం. రైలు ప్రకృతితో పోరాటం చేస్తూ ముందుకు మహావేగంతో సాగిపోతోంది చాలామంది పెట్టెలో నిద్రపోయారు కూడా. నేను ఏదో పత్రిక చదవసాగాను.

"ఉన్నట్టుండి ఆకస్మికంగా పిడుగులు పడినట్టు చప్పుడైంది. మా పెట్టె గట్టిగా కుదిపినట్టయి ఆగిపోయింది. దీపాలు ఆరిపోయాయి. అందరూ ఆ కుదుపుకి క్రింద పడ్డారు. బయట గాఢాంధకారం; భోరున వర్షం హోరున గాలి.

"పదిహేను నిమిషాలవరకూ ఎవరూ తేరుకోలేదు. సామానులు అవీ నెత్తిమీద పడినవాళ్ళు, తదితరులు గోలచెయ్యసాగారు.

"తెగించి నేను మరి కొంతమంది బయట పడ్డాం. ఏముంది సముద్రంలా ఎడతెగని ప్రవాహం. పాముల్లా మెరుపుల్లో మెరుస్తోన్న రైలుపట్టాలు. తక్కిన రైలు కనపడలేదు.

"తక్కిన విషయాలు పేపర్లలో చదివే వుంటారు మీరు. నాకు టీ తాగాలని తోచకపోయినా, నా పెట్టె దాటిపోకపోయినా, నా పేరు ఆ మృత జీవుల పట్టికలో చేరేదే."

ఆగాడు. కమలాకర్‌కి ఆ ఘోర దృశ్యమంతా కళ్ళకు కట్టినట్టయింది. వొళ్ళు జలదరించింది. కళ్ళు చెమ్మగిల్లాయి.

"అదృష్టవంతులు!" అని మాత్రం అనగలిగాడు.

బయట రైలు వేగంగా పోతోంది చలిగాలి రైలుతో యుద్ధంచేస్తో, బలవంతంగా లోపలికి వీచసాగింది.

రైలు ప్రయాణీకులు ప్రాణాలన్నీ గుప్పిళ్ళల్లో పట్టుకుని వున్నారు

"ఇదంతా ఎందుకు చెప్పానో మీరు గ్రహించలేనట్టుంది" అన్నాడాయన.

కమలాకర్ "మీ అనుభవాన్ని చెప్పారు" అన్నాడు.

"దానితో పూర్తికాలేదు; నా అనుభవం. చావవల్సినవాణ్ని బతికేన నేసంతోషంతో బాటు నిజంగా చచ్చివుంటే నా కుటుంబానికి దిక్కేది? అనేబాధకూడా పీడించసాగింది.

వెంటనే హనుమకొండలో వున్న ఓ ఇన్సూరెన్సుకంపెనీ ఆఫీసుకువెళ్ళి 20 వేల రూపాయలకు జీవితభీమా చేశాను. ఎందుకనుకున్నారు? నాకోసం కాదు! నా సంతతి కోసం! నా భార్యకోసం! కంపెనీవాళ్ళు నా తెలివికి ఎంతో మెచ్చుకున్నారు. నన్ను తమకంపెనీ ఏజెంటుగా నియమించారు.

"ఆగండం గడిచిన నా స్వానుభవం అంతా ముందెట్టుకుని, మృత్యుగహ్వరం నుంచి బయటపడ్డ నేను మిమ్మల్నొకటే అడగదల్చుకున్నాను"

"ఏమిటది?"

"మీరు లైఫ్ ఇన్సూర్ చేశారా?"

"లేదు"

"అయితే వెంటనే చెయ్యండి నేను స్వార్థంకోసం కాదు చెప్పేది. అంతా నిష్కామకర్మ - భగవద్గీతలో చెప్పినట్టు. ఈరోజుల్లో జీవితాలు శాశ్వతంకావు. బయటికి వెళ్ళినవాడు ఇంటికివచ్చేవరకూ నమ్మకం లేదు. అందుకే నామాట వినండి"

కమలాకర్‌కి ఇప్పటికి కథ అర్థమైంది. వెంటనే రగ్గు కప్పుకుని నిద్ర నటించసాగాడు. ★

---

## 'ఎక్స్‌రే' కళ్ళు

తెలివైన సీతాయి ఊరుకోలేదు!

'సూశారుగా, బాబుగార్ని! నానంటే సెడ్డ అబిమానం. వద్దంటున్నా బలిమిని తీసుకొచ్చేరు. వయ్యగుమీరి అసలు సంగతి యాదమరిచారు. నాకు గుండెల్లో జబ్బు వర్సమ్మలూ! దగ్గ విన్నారుగా!..."

రాఘవులు ఊరుకోలేదు. పకపక నవ్వుతూ దాని బుగ్గమీద ఒకటి చరిచి "పపస్ పెంకినాయాల! కానీ కర్చులేకుండా యిశాపట్నం ఎల్లొచ్చేసినావ్!"

"అంతేకాదు కొన్నాల్నుంచీ అనుకుంటున్నా. అక్కని సూల్లేదనీ. అదీ పిల్లలూ అక్కడే ఉన్నారు సూశా..."

"సరే అసలు సంగతి సెప్పు. సూశేమన్నారూ?"

"ఏటుంది గనక? మనబయమే...... వీశ్లేదన్నారంట."

రాఘవులి బుర్రమీంచి కొండంత బరువు తగ్గింది. తన సీతాయికే జబ్బూలేదు! తన కింకేంబాధాలేదు! ఎంత అదృష్టం!

'మరి ఉంగర మేటయిందంట?'

"ఊర్నుంచిరాగానే సిన్నమ్మాయిగోరు సెప్పినారు. ఆ సుబద్రయమ్మ కొంగునే ఉండదంట. ఆ సీరమూర్చేసి అడలిపోనారంట!"

సీతాయి కిలకిల నవ్వింది. రాఘవులు పకపక నవ్వేడు. ఇద్దరూ కలసి గట్టిగా... సూట్టిగా నవ్వేరు! ★